APTEL/2008/28200

## తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్ అంతా బిజెపిదే

న్యూ డిల్లీ జూన్ 6 : తెలంగాణలో బిజెపి తన బలాన్ని రోజు రోజుకూ పెంచుకుంటోందని ఆ పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ డిపాజిట్లు కోల్పోయిందని.. కాంగ్రెస్ ను ప్రజలు నమ్మడంలేదని చెప్పారు. రాష్ట్రంలో భవిష్యత్ అంతా బిజెపిదేనని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ? తెలంగాణ ప్రజలు బీజేపీని కోరుకుంటున్నారని అన్నారు.ప్రతి ఎన్నికల్లో బీజేపీకి ఓటింగ్ శాతం పెరుగుతూ వస్తోందని.. బీఆర్ఎస్ ను వద్దనుకొని బీజేపీకి ఓటేశారని చెప్పారు. తెలంగాణలో 8సీట్లు గెలిచుకున్నామని? ఏడు సీట్లలో రెండో స్థానంలో ఉన్నామని తెలిపారు. చాలా చోట్లు బీఆర్ఎస్ కు డిపాజిట్లు కూడా రాలేదన్నారు.




# తెలంగాణ ఫోకస్

తెలుగు దినపత్రిక

ప్రజల తెలంగాణ ప్రతిబింబం


## ఏపీలో 13, తెలంగాణలో 12 స్కూల్స్ రీఓపెన్

హైదరాబాద్, జూన్ 6 : ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు భారీ మెజార్టీతో అధికారం కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఏపీలో ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఆయన జూన్ 12వ తేదీన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అయితే మరోవైపు వేసవి సెలవుల అనంతరం రాష్ట్రంలోని పాఠశాలలు అదే రోజు పునఃప్రారంభంకానున్నాయి. ఈ నేపథ్యంలో పాఠశాలలను ఈనెల 12కు బదులు 13న తెరవాలని టీడీపీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్‌కు వినతి పత్రం అందజేశారు. పాఠశాలల పునః ప్రారంభ తేదీని వాయిదా వేయాలని టీడీపీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ అందులో కోరారు. ఈ నెల 12న సీఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారం చేస్తుండడంతో వాయిదా వేయాలని వినతి చేశారు. దీంతో ఏపీలో స్కూల్స్ రీ ఓపన్ తేదీ వాయిదాపడే అవకాశం ఉంది.కాగా రాష్ట్రంలోని పాఠశాలలకు ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు దాదాపు 50 రోజుల పాటు విద్యాశాఖ వేసవి సెలవులు ప్రకటించిన సంగతి తెలిసిందే.

సంపుటి: 16 సంచిక : 36 కరీంనగర్ శుక్రవారం, జూన్ 07, 2024 ఎడిటర్ : బోనగిరి నర్సింగ్ పేజీలు : 8 రూ. 2 రూపాయిలు

# ప్రజావాణి కార్యక్రమం పునర్ ప్రారంభం



హైదరాబాద్, జూన్ 6 : తెలంగాణ రాష్ట్రంలో రేపటి (జూన్ 7) నుంచి ప్రజావాణి పునఃప్రారంభం కానుంది. ఈ కార్యక్రమం లోక్ సభ ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ వల్ల తాత్కాలిక వాయిదా పడిన విషయం తెలిసిందే. అయితే, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ముగిసినందున తిరిగి ప్రారంభించనున్నారు. ఈ విషయాన్ని ప్రజావాణి ఇంచార్జీ, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి వెల్లడించారు. ప్రజావాణి అర్జీల స్వీకరణ కార్యక్రమం శుక్రవారం నుంచి పునః ప్రారంభం కానున్నట్లు ప్రజావాణి ఇంచార్జీ, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి తెలిపారు. దేశ వ్యాప్తంగా లోక్ సభ ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందు వల్ల ప్రజావాణి అర్జీల కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా పడిందని చిన్నారెడ్డి పేర్కొన్నారు. లోక్సభ ఎన్నికలు 2024 నియోజకవర్గాలు ఎ అభ్యర్థులు ఎ ఎన్నికల ఫలితాలు తెలంగాణలో టీడీపీ కోసం మాస్టర్ ప్లాన్ రూపొందించిన చంద్రబాబు లోక్ సభ ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో ప్రజావాణి అర్జీల స్వీకరణ కార్యక్రమం హైదరాబాద్ నగరంలోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో ప్రతి వారం మంగళ, శుక్ర వారాల్లో కొనసాగుతుందని చిన్నారెడ్డి తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలు తమ సమస్యలను అర్జీల ద్వారా ప్రజావాణిలో అందజేయాలని చిన్నారెడ్డి కోరారు. కాగా, ప్రజావాణి స్టేట్ నోడల్ ఆఫీసర్ గా రాష్ట్ర మున్సిపల్ డైరెక్టర్ దివ్య వ్యవహరిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రజలంతా తమ సమస్యలను ప్రజావాణి ద్వారా ప్రభుత్వానికి తెలియజేయాలని ఆయన కోరారు. దీంతో పెద్ద ఎత్తున ప్రజలు ఈ కార్యక్రమానికి వచ్చి ఫిర్యాదులు చేయడం ప్రారంభించారు.

## ఢిల్లీలో బీజేపీ నేతల కీలక భేటీ.. మంత్రివర్గంలో ఎవరెవరంటే..?



న్యూఢిల్లీ, జూన్ 06: కేంద్రంలో వరుసగా మూడోసారి ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడనున్న నేపథ్యంలో బీజేపీ కీలక నేతలు ఢిల్లీలో సమావేశమయ్యారు. అదే సమ యంలో ఈనవమావేశంలో ఆర్ఎస్ఎస్ కీలక నాయకులు పాల్గొన్నట్లు తెలుస్తోంది. ఎన్డీయే పక్ష నేతగా మోదీని ఎన్నుకున్న నేపథ్యంలో ఆయన ప్రధానిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈనేపథ్యంలో మోదీ మంత్రివర్గంలో ఎవరెవరు ఉండాలి.. బీజేపీ కొత్త అధ్యక్షుడిగా ఎవరిని నియమించాలనేదానిపై ఈ సమావేశంలో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. బుధవారం ఎన్డీయేలో భాగస్వామ్య పక్షాల సమావేశం ఢిల్లీలో జరిగింది. ఈసమావేశంలో ఆయా పార్టీల నేతలు కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటుపై ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో కేంద్రమంత్రిమండలిలో తమకు కావాల్సిన పోర్ట్‌పోలియోల గురించి బీజేపీ జాతయ అధ్యక్షులు అమిత్ షా, ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మోదీ మంత్రివర్గంలో ఏయే పక్షాలకు అవకాశం కల్పించాలి.. ఏయే శాఖలు కూటమిలో భాగస్వామ్య పక్షాలకు ఇవ్వాలనే దానిపై చర్చించినట్లు తెలుస్తోంది. కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మ్యాజిక్ ఫిగర్ బీజేపీకి రాకపోవడంతో కూటమిలో భాగస్వామ్య పక్షాల మద్దతు తప్పనిసరైంది. ఇప్పటికే మోదీ ప్రధాని అభ్యర్థిత్వానికి కూటమిలో భాగస్వామ్య పార్టీలు అంగీకారం తెలిపాయి. భవిష్యత్తుల్లో ప్రభుత్వానికి ఎటువంటి ముప్పు లేకుండా ఉండేవిధంగా ఇప్పటినుంచే బీజేపీ జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. భవిష్యత్తులో కూటమిలోని పార్టీలతో ఎటువంటి పేచీ లేకుండా ఉండేలా మంత్రివర్గం కూర్పు ఉండాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ప్రధానంగా మంత్రివర్గ కూర్పుపై ఈ సమావేశంలో చర్చించారు. బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా నివాసంలో జరిగిన సమావేశంలో అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్‌తో పాటు ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శులు సురేష్ సోని, అరుణ్ కుమార్, దత్తాత్రేయ హొసబళె హాజరయ్యారు.

# ఆధిక్యంలో తీన్మార్ మల్లన్న..!



వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ఉత్కంఠగా కొనసాగుతోంది. ప్రస్తుతం కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఆధిక్యంలో కొనసాగుతూన్నారు. మొదటి ముగిసేసారికి ఆయన ముందంజలో ఉన్నట్లు చెబుతున్నారు. మల్లన్న 12 వేల ఓట్ల ఆధిక్యంలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు బుధవారం ఉదయం 8 గంటలకు ప్రారంభం అయింది. సాయంత్రం 3 గంటలక వరకు బ్యాలెట్ పేపర్లను కట్టలుకట్టడానికే సరిపోయింది. ఆ తర్వాత మొదటి ప్రాధాన్యత ఓట్లు లెక్కించారు. కాగా ఈ ఎన్నికల్లో మొత్తం 52 మంది అభ్యర్థులు పోటీ చేశారు. దీంతో జంబో బ్యాలెట్ పేపర్ వాడారు. ఇది కూడా కౌంటింగ్ లేట్ కావడానికి ఒక కారణంగా చెప్పుకోవచ్చు. ఎమ్మెల్సీకి కౌంటింగ్ కు సంబంధించి గురువారం సాయంత్రానకి పూర్తి స్థాయి ఫలితాలు వచ్చే అవకాశం ఉంది ఒక వేళ రెండో ప్రధాన్యత ఓట్లు లెక్కించాల్సి వస్తే మరింత సమయం పట్టే అవకాశం ఉంది. లోక్సభ ఎన్నికలు 2024 నియోజకవర్గాలు ఎ అభ్యర్థులు ఎ ఎన్నికల ఫలితాలు పిఠాపురంలో పవన్ ఓడిపోతాడని పందెం కట్టి 10 కోట్లు పోగొట్టుకున్న నిర్మాత..? ఈ ఎన్నికల్లో మొత్తం 3,36,013 ఓట్లు పోలయ్యాయి. ఇందులో 50 శాతం కన్నా ఒక్క ఓటు ఎక్కవ ఎవరికి వస్తే వారు విజయం సాధించినట్లు అవుతుంది. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి రాకేష్ రెడ్డి, బీజేపీ నుంచి ప్రేమేందర్ రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా అశోక్ గౌడ్ పోటీ చేశారు. నాలుగు రౌండ్లలో లెక్కిస్తున్నారు. ప్రస్తుతం రెండో రౌండ్ లెక్కింపు కొనసాగుతోంది. ఒక్కో రౌండ్?లో 96 వేల ఓట్లను లెక్కిస్తారు. ఆఖరి రౌండ్?లో మాత్రం 48,013 ఓట్లతో లెక్కింపు ప్రక్రియ ముగియనుంది.

## వచ్చే రెండు రోజులు తెలంగాణలో వర్షాలు



నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతోన్నాయి. రెండు మూడు రోజుల్లో ఏపీ, తెలంగాణలో పూర్తిగా వ్యాపించే అవకాశం ఉంది. దీంతో వచ్చే మూడు రోజుల్లో తెలంగాణతో పాటు ఏపీలో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. రుతుపవనాలు ఇప్పటికే రాయసీమలోకి ప్రవేశించినట్లు తెలుస్తోంది. దీంతో తిరుపతిలో మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు 8.82 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదు అయింది. రుతుపవనాల కారణంగా బంగాళాఖాతం నుంచి భారీ మేఘాలు ఏపీ, తెలంగాణకు వచ్చే అకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. తెలంగాణలో పలు జిల్లాల్లో వానలు పడే అవకాశం ఉంది. శుక్రవారం వికారాబాద్, గద్వాల, నారాయణపేట, వనపర్తి, నాగర్ కర్నూలు, సంగారెడ్డి, ఆదిలాబాద్, సూర్యాపేట, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. వర్షాలు కురిసే సమయంలో ఈదురుగాలులు, మెరుపులు, పిడుగులు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. దక్షిణ కోస్తాంధ్ర, ఉత్తర తమిళనాడు ప్రాంతంలో నైరుతి బంగాళాఖాతంలో ఆవహించిన ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది.

## సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్..!



న్యూఢిల్లీ, జూన్ 06: తాజాగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమి బలం పుంజుకుంది. అంతేకాదు కొన్ని ప్రాంతాల్లో బీజేపీకి సైతం గట్టి పోటీ ఇచ్చింది. ఇక ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 99 స్థానాలకు గెలుచుకుంది. దీంతో లోక్‌సభలో ఆ పార్టీ ప్రతిపక్ష హోదా లభించినట్లు అయింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆ పదవి చేపట్టాలంటూ ఆ పార్టీలోని నేతలు ఎక్స్ వేదికగా అభిప్రాయపడుతున్నారు. ఆ క్రమంలో వారి అభిప్రాయాలు.. కాంగ్రెస్ సీనియర్ నేత కార్తీ చిదంబరం స్పందించారు. 'కాంగ్రెస్ పార్టీకే ఆ స్లాట్ వస్తుందని భావిస్తున్నానన్నారు. తన వ్యక్తిగత అభిప్రాయం ప్రకారం రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా బాధ్యతలు చేపట్టాలని ఆయన తన అభిప్రాయాన్ని తెలియజేశారు. ఇక కాంగ్రెస్ పార్టీ ఎంపీ మాణిక్కం ఠాగూర్ స్పందిస్తూ.. లోక్‌సభలో రాహుల్ గాంధీ తమ నాయకుడిగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ ఎన్నికల్లో ప్రజల మధ్యకు వెళ్లి రాహుల్ గాంధీ పేరు చెప్పి ఓట్లు అడిగానన్నారు. తమ పార్టీ నుంచి ఎన్నికైన సభ్యులంతా ఇదే విధంగా కోరుకుంటారన్నారు. అయితే తమది ప్రజాస్వామిక పార్టీ అని ఆయన ఈ సందర్భంగా అభివర్ణించారు. ఇక కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు వివేక్ తంఖా సైతం స్పందించారు. ఈ ఎన్నికల ప్రచారాన్ని రాహుల్ ముందుండి నడించారన్నారు. ఆ క్రమంలో ఆయన సభలో పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాలని ఆకాంక్షించారు. పార్టీ ఎంపీలు ఆ దిశగా అడుగులు వేసి.. ఆయన్ని నాయకులుగా ఎన్నుకోవాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. లోక్‌సభలో రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా ఉంటే తాము సైతం స్వాగతిస్తామని మహారాష్ట్ర ఎంపీ సంజయ్ రౌత్ స్పష్టం చేశారు. ఇక అమేఠీ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నిలిచి గెలిచిన కేఎల్ శర్మ సైతం లోక్‌సభలో ప్రతిపక్షనేతగా రాహుల్ గాంధీ బాధ్యతలు చేపట్టాలని ఆకాంక్షించారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు పై తనిఖీలు !

- మేడిగడ్డ , అన్నారం సుందిళ్ల బ్యారేజ్ లపై ప్రత్యేక అధ్యయనం
- కాళేశ్వరం ప్రాజెక్టుపై కమిషన్ కు 50కు పైగా ఫిర్యాదులు
- రేపు కడెం, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో మంత్రి ఉత్తమ్ పర్యటన

హైదరాబాద్, జూన్ 6 : కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరుపుతున్న జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ గురువారం హైదరాబాద్‌కు రానున్నారు. 7న అన్నారం, 8న సుందిళ్ల బ్యారేజీలను పరిశీలించనున్నారు. ఈనెల 10వ తేదీలోపు బ్యారేజీలకు మరమ్మతులు/పునరుద్ధరణ పనులు పూర్తి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరిన విషయం విదితమే. నిపుణుల కమిటీ కూడా ఇప్పటికే బ్యారేజీలను పరిశీలించింది. పనులు ఎంత వరకూ చేపట్టారన్న విషయాన్ని తెలుసుకోవడానికి పీసీ ఘోష్ క్షేత్రస్థాయిలో పర్యటించనున్నారు. మరోవైపు కడెం ప్రాజెక్టుతోపాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం పరిశీలించనున్నారు.కడెం ప్రాజెక్టులో మరమ్మతులకు ప్రభుత్వం రూ.3.81 కోట్లను కేటాయించగా... ఆ నిధులతో పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పనులను మంత్రి ఉత్తమ్ పరిశీలించి, తగిన ఆదేశాలు ఇవ్వనున్నారు. ఆ తర్వాత సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీలనూ పరిశీలించ నున్నారు. కాగా, మేడిగడ్డ బ్యారేజీలో 16, 17వ నంబర్ గేట్లను బలవంతంగా ఎత్తే ప్రక్రియ గురువారం చేపట్టనున్నారు. ఈ మేరకు ఈఎన్సీ(జనరల్) గుమ్మడి అనిల్‌కుమార్‌తో పాటు సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్(సీడీవో) ఓరుగంటి మోహన్‌కుమార్ మేడిగడ్డ బ్యారేజీని సందర్శించనున్నారు. జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్‌కు 54 ఫిర్యాదులు అందాయి. గత మే 31వ తేదీలోగా కమిషన్ కార్యాల యానికి నోటరీ ద్వారా అఫిడవిట్ రూపంలో ఫిర్యాదు చేయాలని కమిషన్ తరపున నీటిపారుదల శాఖ బహిరంగ ప్రకటన ఇచ్చింది. గడువు పూర్తయిన తర్వాత ఎన్ని ఫిర్యాదులు వచ్చాయని లెక్క తీయగా... 54 దాకా వచ్చినట్లు తేలింది. కాగా, బ్యారేజీల నిర్మాణంలో నిర్ణయాత్మక పాత్ర పోషించిన అధికారులు, ఇంజనీర్లు, మాజీ ప్రజాప్రతినిధులకు రెండో వారం లేదా మూడో వారంలో కమిషన్ నోటీసులు ఇచ్చే అవకాశాలున్నట్లు తెలిసింది.

## చంద్రబాబుకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఫోన్..



హైదరాబాద్, జూన్ 6 : ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి తిరుగులేని విజయం సాధించిన విషయం తెలిసిందే.. ఎన్డీఏ కూటమి - 164 (టీడీపీ-135, జనసేన 21, బీజేపీ 8) స్థానాల్లో విజయం సాధించగా.. వైసీపీ 11 స్థానాలకే పరిమితమైంది. కాగా.. చంద్రబాబు నాయుడు సారథ్యంలో టీడీపీ తిరుగులేని విజయం సాధించడం, మరోసారి అధికారం చేపడుతుండటం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, సెలబ్రిటీల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఏపీకి కాబోయే సీఎం చంద్రబాబుకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబుకు సీఎం రేవంత్ రెడ్డి ఫోన్ చేసి విషెస్ చెప్పారు. 4వ సారి బాధ్యతలు చేపడుతున్న చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ .. పలు విషయాలను కూడా చర్చించారు. రెండు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కొనసాగాలని, విభజన చట్టానికి సంబంధించి పెండింగ్లో ఉన్న అంశాలను సహృద్భావ వాతావరణంలో పరిష్కరించుకునేందుకు సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి చంద్రబాబును కోరారు. కాగా.. తన నివాసంలో మహబూబాబాద్ నియోజకవర్గ ఫలితాలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ క్రమంలోనే.. రేవంత్ రెడ్డి చంద్రబాబుకు ఫోన్ చేసి మాట్లాడారు. ఇదిలాఉంటే.. రేవంత్ రెడ్డి.. లోక్ సభ ఫలితాల నాటినుంచి వరుసగా సమావేశాలు నిర్వహిస్తూ.. లోక్ సభ స్థానాల ఓటమిపై సమీక్షిస్తున్నారు. తాజాగా.. మహబూబాబాద్ నియోజవర్గంపై సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రి సీతక్క, ఎంపీ బలరాం నాయక్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, విప్ రాంచంద్ర నాయక్, నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# మతపరమయిన పొలరైజేషన్ తో బీజేపీకి తగ్గిన ఓట్లు : కొండా విశ్వేశ్వర్ రెడ్డి



చేవెళ్ల, జూన్ 6 : కేంద్రం లో ఎవరు ఉంటే మంచిదో ప్రజలు ఆలోచన చేసి మోదీ ని గెలిపించారు. మోదీ వేవ్ చేవెళ్ల లో వచ్చింది.. అందుకే ఇంత మెజారిటీ వచ్చిందని ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే బారీగా ఓటు శాతం పెరిగింది. శేరిలింగంపల్లి లో భారీగా మెజారిటీ వచ్చింది. చదువుకున్న వారు కూడా బయటకు వచ్చి ఓటేశారు. బస్తీ లలో సైతం బీజేపీ కి లీడ్ వచ్చింది. ఎన్నికల్లో పోలీసులు అసలైన తెలంగాణ పోలీసులు లాగా పనిచేశారు. బీఆర్ఎస్ కు ఓటేసిన వారే కాదు కాంగ్రెస్ కు ఓటేసిన వారు కూడా బీజేపీ కి ఓటేశారు. రఘునందన్ రావు గెలవడం సంతోషం గా ఉంది. డబ్బు, మద్యం అక్కడ పనిచేయలేదు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో శేరిలింగంపల్లి పరిధి లో పది సీట్లు వస్తాయి. మునిసిపాలిటీ లలో భారీ మెజారిటీలు మాకు వచ్చాయి. అసెంబ్లీ ఎన్నికల్లో అధిక స్థానాలు గెలుచుకుంటాం. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగాలేదు. జీతాలు కూడా ఇచ్చే పరిస్థితి కూడా ఇప్పుడు లేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి అధిక నిదులు వచ్చేలా నా వంతు కృషి చేస్తా. మైనారిటీల మెదడులో విషం నింపింది కాంగ్రెస్ పార్టీ . బీజేపీ వస్తే అధికారం లోకి వస్తే సెకండ్ క్లాస్ సిటిజన్ గా చూస్తారని ప్రచారం చేసింది. బీజేపీ ఒక మతనికి కాకుండా దేశం లో అన్ని వర్గాల కోసం పనిచేస్తుంది. కొలిషన్ ప్రభుత్వం ఏర్పాటు చేసినా గత రెండు టేర్మ్ లలో ఎలా పనిచేశామో అలాగే పనిచేస్తాం. పాలసీలలో ఎలాంటి మార్పులు రావు. కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు చేసేలా కృషి చేస్తా. బీజాపూర్ హైవే పనులు పూర్తి చేసేలా కృషి చేస్తా. ఎంపీ లాడ్స్ అన్నీ గ్రామాలకు అందేలా చేస్తాను. ఎన్నికలు దగ్గర పడే కొద్దీ ప్రతిపక్ష పార్టీలు చేతులు ఎత్తేశారు. కాంగ్రెస్ పార్టీ కి గతం లో డిపాజిట్లు కూడా రాలేదు. కాంగ్రెస్ కు కూడా బీఆర్ఎస్ ఓట్లు వెళ్లాయి. కాంగ్రెస్ కు వేసిన ఓట్లు కూడా మాకు వచ్చాయి.

# నిబంధనల ప్రకారం పక్కాగా గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ – రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



రాజన్న సిరిసిల్ల, జూన్ -06 : జూన్ 9న జరుగనున్న గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను నిబంధనల ప్రకారం పక్కగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ, వానాకాలం పంట సీజన్ విత్తనాలు, ఎరువుల లభ్యత, మిషన్ భగీరథ త్రాగు నీటి కనెక్షన్ల సర్వే, స్కూల్ యూనిఫాంల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ లు పి.గౌతమి, ఖీమ్యా నాయక్ లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ స్ట్రాంగ్ రూం నుండి పరీక్షా కేంద్రానికి ప్రశ్నా పత్రాలు, తిరిగి పరీక్షా కేంద్రం నుండి జవాబు పత్రాలు రిసెప్షన్ సెంటర్ కు తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, స్ట్రాంగ్ రూమ్ నుంచి పోలీస్ బందోబస్తుతో తీసుకొని వెళ్ళి పరీక్షా కేంద్రాల్లోని లైజనింగ్ అధికారులకు అందజేయాలని, రిసెప్షన్ సెంటర్ లో టి.జి.ఎస్.పి.ఎస్.సి. అధికారులకు అందజేయాలని ఆదేశించారు. ప్రశ్న పత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ లను సన్నద్ధం చేయాలని, రేపు జిల్లాలకు ముఖ్యమైన సామాగ్రి, ప్రశ్న పత్రాలు చేరుకుంటాయని, వాటిని భద్రపరిచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.పరీక్ష కేంద్రం పరిసరాలు 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రం సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను పూర్తిస్థాయిలో మూసివేయాలని సీఎస్ సూచించారు. వానాకాలం పంట సీజన్ ప్రారంభమవుతుందని, రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలు, ఎరువుల స్టాక్ మన రాష్ట్రంలో ప్రతి జిల్లాలో సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, వాటి పంపిణీ లో ఎక్కడా ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. రాబోయే 20 నుంచి 25 రోజుల వ్యవధిలో చాలా వరకు రైతులు విత్తనాల కొనుగోలు చేస్తారని, ఈ సమయంలో క్షేత్రస్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ నకిలీ విత్తనాలను అరికట్టాలని అన్నారు. వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ నకిలి విత్తనాలు ఎక్కడా విక్రయించకుండా చూడాలని, నకిలి విత్తనాలు విక్రయిస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు ప్రభుత్వం గుర్తించిన లైసెన్స్ విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని, విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులు తప్పనిసరిగా బిల్లు రశీదు తీసుకోవాలని, సీల్డ్ ప్యాకెట్లను మాత్రమే రైతులు కొనుగోలు చేయాలని విస్తృతంగా ప్రచారం చేయాలని సీఎస్ సూచించారు. ప్రతి రైతు వారిగా అవసరమైన విత్తనాల పై రిజిస్టర్ నిర్వహించాలని అన్నారు. వానకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు అవసరమయ్యే పచ్చి రొట్టె విత్తనాలు సైతం అందుబాటులో ఉంచాలని, వరి సన్న రకాల విత్తనాల స్టాక్ లు, పత్తి విత్తనాలలో అధికంగా ఉంచాలని తెలిపారు. పత్తి విత్తనాలను రైతులకు అవసరమైన మేర అందుబాటులో ఉంచాలని, రైతులకు అవసరమైన రకాల విత్తనాలు అందుబాటులో లేని పక్షంలో త్వరితగతిన సదరు విత్తనాల స్టాక్ మార్కెట్ లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, మంచి విత్తనాలు రైతులు వినియోగించాలని అన్నారు.

# గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలి – రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



పెద్దపల్లి, జూన్ -06: జూన్ 9న జరుగనున్న గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్, ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ, వానాకాలం పంట సీజన్ విత్తనాలు, ఎరువుల లభ్యత, మిషన్ భగీరథ, త్రాగు నీటి సరఫరాపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, అధికారులు ఎటువంటి చిన్న తప్పిదాలు జరుగకుండా, గతంలో నిర్వహించిన పరీక్షల అనుభవంతో జూన్ 9న ఉదయం 10-30 నుండి మధ్యాహ్నం 1-00 వరకు నిర్వహించనున్న గ్రూప్ 1 పరీక్షను ప్రశాంత వాతావరణంలో, సజావుగా జరిగేలా కట్టుదిట్టంగా ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. ప్రశ్నా పత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూములను సన్నద్ధం చేయాలని, రేపు జిల్లాలకు ముఖ్యమైన సామాగ్రి, ప్రశ్నా పత్రాలు చేరుకుంటాయని, వాటిని భద్రపరిచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్ష కేంద్రం పరిసరాలలో 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రం సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను పూర్తి స్థాయిలో మూసివేయాలని సీఎస్ సూచించారు. స్ట్రాంగ్ రూం నుండి పరీక్షా కేంద్రానికి ప్రశ్నా పత్రాలు, తిరిగి పరీక్షా కేంద్రం నుండి జవాబు పత్రాలు రిసెప్షన్ సెంటర్ కు తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, స్ట్రాంగ్ రూమ్ నుంచి పోలీస్ బందోబస్తుతో తీసుకొని వెళ్ళి పరీక్షా కేంద్రాల్లోని లైజనింగ్ అధికారులకు అందజేయాలని, రిసెప్షన్ సెంటర్ లో టి.జి.ఎస్.పి.ఎస్.సి. అధికారులకు అందజేయాలనిఆదేశించారు. వానాకాలం పంట సీజన్ ప్రారంభమవు తుందని, రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలు, ఎరువుల స్టాక్ మన రాష్ట్రంలో ప్రతి జిల్లాలో సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, వాటి పంపిణీ లో ఎక్కడా ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. రాబోయే 20 నుంచి 25 రోజుల వ్యవధిలో చాలా వరకు రైతులు విత్తనాలను కొనుగోలు చేస్తారని, ఈ సమయంలో క్షేత్రస్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ నకిలీ విత్తనాలను అరికట్టాలని అన్నారు. వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ నకిలి విత్తనాలు ఎక్కడా విక్రయించకుండా చూడాలని, నకిలి విత్తనాలు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు ప్రభుత్వం గుర్తించిన లైసెన్స్ విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని, విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులు తప్పనిసరిగా బిల్లు రశీదు తీసుకోవాలని, సీల్డ్ ప్యాకెట్లను మాత్రమే రైతులు కొనుగోలు చేయాలని విస్తృతంగా ప్రచారం చేయాలని సీఎస్ సూచించారు. రైతులకు అవసరమైన విత్తనాలపై రిజిస్టర్ నిర్వహించాలని అన్నారు. వానా కాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు అవసరమయ్యే పచ్చి రొట్టె విత్తనాలు సైతం అందుబాటులో ఉంచాలని, వరి సన్న రకాల విత్తనాల స్టాక్ లు ఉంచాలని తెలిపారు. పత్తి విత్తనాలను రైతులకు అవసరమైన మేర అందుబాటులో ఉంచాలని, రైతులకు అవసరమైన రకాల విత్తనాలు అందుబాటులో లేని పక్షంలో త్వరితగతిన సదరు విత్తనాల స్టాక్ మార్కెట్ లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, మంచి విత్తనాలు రైతులు వినియోగించాలని అన్నారు.

# పోటేత్తుతున్న అభిమానం



వరంగల్ మే 6 తెలంగాణ నుండి ఫోకస్ ప్రతినిధి : జరిగిన వరంగల్ పార్లమెంట్ ఎన్నికలలో భారీ మెజారిటీతో అఖండ విజయం సాధించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారికి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా అభినందనలు వెలువెత్తుతున్నాయి. ఎంపీ కడియం కావ్య గారికి శుభాకాంక్షలు తెలిపేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలివాస్తున్నారు. హన్మకొండ లోని ఎమ్మెల్యే గారి నివాసం వద్ద పండగ వాతావరణం నెలకొని ఉంది. జై కాంగ్రెస్... జై కడియం కావ్య నినాదాలతో కాంగ్రెస్ కార్యకర్తలు సందడి చేస్తున్నారు. ఎంపీ కడియం కావ్య గారిని, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారిని కలిసి పుష్పగుచ్చాలు ఇచ్చి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ కి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు



వరంగల్ మే 6 తెలంగాణ నుండి ఫోకస్ ప్రతినిధి : బాల సముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం లో భారత రాష్ట్ర సమితి వరంగల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మారపల్లి సుధీర్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మారపల్లి సుధీర్ కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటమి గెలుపు అనేది సహజం అని,ప్రజల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు.ప్రజల తీర్పును గౌరవిస్తామని, ప్రజల పట్ల నిబద్ధతతో ఉంటామని, కాంగ్రెస్ పార్టీ అమలు కానీ ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజల్ని మోసం చేస్తుందని అన్నారు.ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ ని చేస్తామని చెప్పి రైతులను మోసం చేస్తూ, వారి ఓట్లను దండుకుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక మోసపూరిత హామీలతోపాటు డబ్బులను కూడా పంపిణీ చేసి ఎన్నికల్లో గెలిచిందని అన్నారు. ప్రజల తీర్పును శిరసా వహిస్తానని, రానున్న రోజుల్లో తిరిగి బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందనే ధీమాను వ్యక్తం చేశారు. 64 మంది ఎమ్మెల్యేలతో గద్దెనెక్కినటువంటి కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల్లో 8 సీట్లకే పరిమితమైందని ఆరు నెలల్లోనే ఇంత వ్యతిరేకత వచ్చిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత ఇలాకాలో, ముఖ్యమంత్రి ఇంతకుముందు ఎంపీగా గెలుపొందిన మల్కాజిగిరిలో సైతం బిజెపి అభ్యర్థులు గెలిచారంటే సీఎం పాలన ఏ విధంగా ఉందో ప్రజలకు అర్థమైందన్నారు. 6 గ్యారంటీలో 13 అంశాల్లో ఐదు హామీలను నెరవేర్చకుండానే నెరవేర్చిందని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తూ ఇంకా ప్రజలను మభ్యపెడుతూ అభివృద్ధి ఆక్షేపణ లేకుండా చేస్తున్నటువంటి ముఖ్యమంత్రి కి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు.మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ విజయ డంకా మోగించిందని అన్నారు. ఇది కూడా సీఎం జిల్లా కావడం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ని సైతం ఓడిపోవడం జరిగిందని అన్నారు.ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి మంత్రులంతా కలిసి 15 ఎంపీలను గెలుస్తామని చెప్పినటువంటి వారు 8 సీట్లు గెలిచారని, వారి అంచనాలు తలకిందులు అయ్యాయని అన్నారు. బిజెపి పార్టీ కూడా దేశవ్యాప్తంగా అనుకున్న స్థానాలు గెలవలేక పోయిందని, బిజెపిపై ప్రజలు వ్యతిరేకతతో ఉన్నారని, అందుకే పార్లమెంట్ స్థానాలు భారీగా తగ్గాయని అన్నారు.ఎన్ డి ఎ కూటమి లోని పార్టీలతో జతకట్టి నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా మరొకసారి కాబోతున్నారే తప్ప, 400 సీట్లు గెలుస్తామన్న బిజెపి గతంలో గెలిచిన సీట్లు కూడా గెలవలేదని అన్నారు.పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు జాతీయ పార్టీలను చూసి ఓటేసారని అన్నారు. అయినా కానీ వరంగల్ లోక్ సభ స్థానంలో సుమారు రెండు లక్షల 30 వేలు ఓట్లు బి ఆర్ ఎస్ పార్టీకి రావడానికి కృషి చేసినటువంటి కార్యకర్తలకు, నాయకులకు, ప్రజాప్రతినిధులకు, మాజీ ఎమ్మెల్యేలకు, మాజీ ఎమ్మెల్సీలకు ధన్యవాదాలు తెలిపారు. ఇకనైనా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిపై దృష్టి పెట్టాలని,చిహ్నాల మార్పుల పైన,తెలంగాణ తల్లి విగ్రహం మార్పు పైన దృష్టి పెట్టకుండా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజనీకాంత్,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడతల సారంగపాణి,నార్ల గిరి రమేష్, నయీముద్దీన్,చింతం యాదగిరి ,సయ్యద్ మసూద్, బండి రజనీ కుమార్,జోరిక రమేష్ పోలపల్లి రామ్మూర్తి,చంద్రమోహన్, సల్వాజి రవీందర్ రావు,రమేష్, కుసుమ లక్ష్మీనారాయణ, ఖలీల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# 40 ఏళ్ల తర్వాత మహిళకు పట్టం



**వరంగల్, జూన్ :** చరిత్రాత్మక వరంగల్ పార్లమెంటు ఎంపీగా 4 దశాబ్దాల తర్వాత మహిళ పార్లమెంట్ లో అడుగుపెడుతోంది. 1984లో వరంగల్ పార్లమెంట్ స్థానం నుండి మహిళ ప్రాతినిథ్యం వహించింది. సుదీర్ఘకాలం తరువాత 2024 ఎన్నికల్లో వరంగల్ పార్లమెంటు స్థానం నుండి మరో మహిళకు చట్టసభలకు వెళ్లే అవకాశం వచ్చింది. మరో విశేషమేమిటంటే ఇద్దరూ డాక్టర్లే. ఆ మహిళా ఎంపీలే ఒకరు డాక్టర్ కల్పనా దేవి కాగా మరొకరు డాక్టర్ కడియం కావ్య.1980 దశకంలో రాజకీయాల్లో మహిళలకు అంతంత ప్రాధాన్యత ఉన్న సమయంలో డాక్టర్ వృత్తిలో కొనసాగుతున్న కల్పన దేవి 1984లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా వరంగల్ పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేసి విజయం సాధించింది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా తెలుగుదేశం పార్టీ రావడం జరిగింది. వరంగల్ పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేసిన కల్పన దేవి సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కమాలుద్దీన్ హమ్మద్ పై 8 వేల 456 ఓట్ల తో విజయం సాధించింది. కొత్తగా వచ్చిన తెలుగు దేశం పార్టీ కి తోడు మహిళగా వరంగల్ జిల్లా రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగింది. 1984లో కల్పన దేవి తరువాత ఎంపీ గా వరంగల్ పార్లమెంట్ స్థానం నుండి మహిళకు అవకాశం రాలేదు. 2024 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అనేక రాజకీయ పరిణామాల మధ్య కడియం కావ్య కాంగ్రెస్ పార్టీ నుండి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీలో నిలబడింది. కావ్య అభ్యర్థిత్వం పై అనేక ఆరోపణలు, ప్రత్యర్థులు విమర్శలు తీవ్ర రాజకీయ చర్చకు దారితీసాయి. గెలుపే కష్టమనుకున్న సమయంలో 2 లక్షల 19 వేల 691 ఓట్ల మెజార్టీ తో రికార్డు సృష్టించింది. సమీప బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ పై విజయం సాధించింది. 40 సంవత్సరాల తరువాత రాణి రుద్రమ వారసురాలిగా పార్లమెంటులో అడుగుపెడుతుంది.కల్పన దేవి రాజకీయాల్లోకి రాకముందు. వరంగల్ నగరంలో ప్రైవేట్ నర్సింగ్ హోమ్ నిర్వహిస్తూ డాక్టర్ గా కొనసాగుతుంది. తెలుగు దేశం పార్టీ ఏర్పాటు తో రాజకీయాల్లో వచ్చిన కల్పన దేవి 1984 ఎన్నికై ఆ తరువాత కాంగ్రెస్ పార్టీ లో చేరి సుదీర్ఘ కాలం వరంగల్ జిల్లా రాజకీయాల్లో కొనసాగారు. 2ూ24 లో గెలిచిన కడియం కావ్య సైతం డాక్టర్. వైద్య విద్యను పూర్తి చేసిన కావ్య ప్రభుత్వ వైద్యురాలిగా కొనసాగుతూ తండ్రి కడియం శ్రీహరి వారసురాలిగా రాజకీయాల్లోకి వచ్చారు.1984 లో 2024 లో వరంగల్ పార్లమెంట్ సభ్యులుగా పార్లమెంట్ లో అడుగుపెట్టారు.కల్పన దేవి తరువాత 2008 లో వరంగల్ పార్లమెంట్ కు జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున కొండ సురేఖ పోటీ చేసే అవకాశం వచ్చినా విజయం సాధించలేదు.

# లిట్మస్ టెస్ట్ లో రేవంత్ పాస్

**హైదరాబాద్, జూన్ :** తెలంగాణ లోక్ సభ ఎన్నికల ఫలితాలను బట్టే... రేవంత్ రెడ్డి ప్రభుత్వ మనుగడ ఉంటుందని రాజకీయవర్గాలు ఓ అంచనాకు వచ్చాయి. ఇప్పుడు ఫలితాలు వచ్చాయి. కాంగ్రెస్ తిరుగులేని విజయం సాధించకపోయినా సరే.. ఆ పార్టీ ప్రభుత్వానికి వచ్చే నష్టమేం లేదన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. దీనికి కారణం బీజేపీతో సమానంగా సీట్లు తెచ్చుకోవడమే కాదు కేంద్రంలో బీజేపీ కి సంపూర్ణ మెజార్టీ రాకపోవడం కూడా ఓ కారణమని అంచనా వేస్తున్నారు. తెలంగాణ లోక్ సభ ఎన్నికల ఫలితాలు అనుకున్నట్లుగానే బీజేపీ, కాంగ్రెస్ మధ్య పోటాపోటాగా సాగాయి. చివరికి రెండు పార్టీలు చెరో ఎనిమిది సీట్లను గెల్చుకున్నాయి. మజ్లిస్ పార్టీ తన హైదరాబాద్ సీటును నిలబెట్టుకుంది. బీఆర్ఎస్ పార్టీకి ఒక్కటంటే ఒక్కటి కూడా రాలేదు. రెండు, మూడు చోట్ల మినహా అన్ని చోట్ల మూడో స్థానంలో ఉంది. చాలా చోట్ల డిపాజిట్లు కోల్పోయింది. కంటోన్మెంట్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించారు. అంటే.. కాంగ్రెస్ కు మరో ఎమ్మెల్యే యాడ్ అయ్యారు. ఇప్పుడు కాంగ్రెస్ కు అధికారికంగా అరవై ఐదు మంది ఎమ్మెల్యేలు ఉంటారు. బీఆర్ఎస్ నుంచి వచ్చి చేరిన వారు అదనం. బీజేపీ కాంగ్రెస్ కన్నా ఒకటి , రెండు సీట్లలో ఎక్కువ సాధించి ఉన్నట్లయితే..ఆ పార్టీ నుంచి కాపాడుకోవడం కష్టమయ్యేది. ఇప్పుడు కేంద్రంలోనూ బీజేపీ బలహీన ప్రభుత్వమే ఏర్పడుతోంది. మిత్రపక్షాల మీద ఆధారపడి ప్రభుత్వాన్ని నడపాల్సి ఉంటుంది. అందుకే వారు తెలంగాణ ప్రభుత్వం జోలికి వచ్చే అవకాశం లేదు. లంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటి నుండి ఆ ప్రభుత్వం ఉండదని పదే పదే అభిప్రాయం చెప్పేవారే ఎక్కువగా ఉన్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ నేతలు. ఎలా జరుగుతుందో కూడా విశ్లేషించేవారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరిమితంగా సీట్లు వస్తాయని.. బీజేపీకి ఎక్కువ వస్తాయని ఆ తర్వాత బీజేపీ ఆ ప్రభుత్వాన్ని పడగొట్టేస్తుందని అంచనాలు వేస్తూ వచ్చారు. కేసీఆర్ కూడా తమ పార్టీ సమావేశాల్లో ఇవే చెబుతూ వచ్చారు. వందకుపైగా ఎమ్మెల్యేలు ఉన్న తన ప్రభుత్వాన్నే కూల్చేందుకు బీజేపీ నేతలు ప్రయత్నించారని కాంగ్రెస్ కు సహించే ప్రశ్నే ఉండదని ఆయన అభిప్రాయం. ఈ పరిస్థితి తీసుకు రావడానికి ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో కేసీఆర్ బీజేపీకి సహకరించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత పెరిగిందని తేల్చేందుకు బీజేపీకి సైలెంట్ గా సపోర్టు చేశారు. అది లోక్ సభ ఎన్నికల ఫలితాల్లో స్పష్టమయింది.

# ఇక కమలానికి ప్రతిపక్ష హోదా?

హైదరాబాద్, జూన్ 6 : పార్లమెంట్ ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ చెప్పినట్లు బీజేపీ మంచి విజయాలు నమోదు చేసింది. కాంగ్రెస్ తో పోటీగా ఎనిమిది సీట్లలో విజయం సాధించింది. బీజేపీ అనుకున్న ఫలితాలను సాధించింది. అధికార కాంగ్రెస్ కూడా ఎనిమిది స్థానాలను సాధించింది. అయితే ప్రతిపక్ష బీఆర్ఎస్ మాత్రం ఎంపీ స్థానాల్లో ఉనికిని కోల్పోయింది. ఒక్కరంటే ఒక్కరూ విజయం సాధించలేదు. వచ్చే కొద్ది నెలల్లోనే బీజేపీనే ప్రధాన ప్రతిపక్షంగా మారే ప్రయత్నం చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉన్న పాజిటివిటీని కాపాడుకుంటే.. బీజేపీ తెలంగాణలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగడం ఖాయంగా కనిపిస్తోందని రాజకీయవర్గాలంటున్నాయి. బీజేపీ అసెంబ్లీ ఎన్నికలకు ఆరేడు నెలల ముందు కూడా అత్యంత బలంగా ఉంది. కాంగ్రెస్ బలహీనంగా ఉంది. పోటీ బీఆర్ఎస్, బీజేపీ మధ్యనే జరుగుతుందన్న అభిప్రాయం కూడా వినిపించింది. అయితే బీజేపీ పెద్దలు తీసుకున్న కొన్ని అనూహ్య నిర్ణయాల వల్ల బీజేపీ వెనుకబడిపోయింది. కాంగ్రెస్ ఒక్క సారిగా ముందుకు వచ్చింది., బండి సంజయ్ ను మార్చేయడం.. కవితను ఎన్నికలకు ముందు అరెస్టు చేయకపోవడం వంటివి దెబ్బతీశాయని బీజేపీ నేతలు భావిస్తూ ఉంటారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ మెరుగైన ఫలితాలు సాధించింది. ఎనిమిది స్థానాల్లో గెలిచింది. పదహారు శాతానికిపైగా ఓటు బ్యాంక్ సాధించింది. పార్లమెంట్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ తో పోటీ పడి ఓటు బ్యాంక్ తెచ్చుకుంది.

Edited, Printed, Published and Owned by B. Narsingh, Printed at Vijetha Graphics & Offset Printers, H.No. 19-6-109, Godavarkhani,Karimnagar, Telangana State.
Published at H.No. 15-4-76/4, Jawaharnagar, Godavarikhani, Karimnagar, Telangana State,. Editor B. Narsingh, Email : kranthi995@gmail.com, tnfocus5@gmail.com
Website : telangananundifocus.com Cell : 7995282199, 9959954795.